www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 2 సంచిక -315 గురువారం 30 జనవరి 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-
Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Districts

# కుంభమేళాలో తొక్కిసలాట

## 20 చేరిన మరణాలు
### కొనసాగుతున్న సహాయ కార్యక్రమాలు


PTI

- త్రివేణి సంగమం వద్ద తొక్కిసలాట
- 100 మందికి పైగా గాయాలు
- మౌనీ అమావాస్య సందర్భంగా
- 10 కోట్ల మంది భక్తుల రాక
- రద్దీ కారణంగా బారికేడ్ల విరగడంతో ప్రమాదం
- స్పందించిన ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్
- త్రివేణి సంగమ ఘాట్ లో స్నానాలు నిషేధం
- ఇతర ఘాటలకు భక్తుల మళ్లింపు
- ఇప్పటికే 8 కోట్ల మంది పుణ్య స్నానాలు
- ప్రధాని, రాష్ట్రపతి ఘటనపై దిగ్భ్రాంతి
- ప్రయోగ రాజ్ కు రైళ్లు, బస్సు సర్వీస్ లు రద్దు



ప్రయోగరాజ్ జనవరి 29ప్రజావినికిడి -ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో అంగరంగ వైభవంగా కొనసాగుతున్న మహా కుంభ మేళా లో అపశృతి చోటు చేసుకుంది. త్రివేణి సంగమం వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 20మంది భక్తులు మరణించారు. మరో వంద మంది గాయపడ్డారు. మౌని అమావాస్యను పురస్కరించుకుని మూడో అమృత స్నానం కోసం పెద్ద సంఖ్యలో ప్రయాగ్రాజ్ కు భక్తులు తరలిరావడంతో బుధవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో తొక్కిసలాట చోటుచేసుకుంది. దీంతో సెక్టార్-2లోని భక్తుల తాకిడికి బారికేడ్లు విరిగి భారీ తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో సుమారు 20 మంది మృతిచెందగా .. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భయపడుతున్నారు. ఘటన జరిగిన వెంటనే స్పందించిన సిబ్బంది.. గాయపడిన వారిని చికిత్స కోసం అంబులెన్సుల్లో సమీప ఆస్పత్రులకు తరలించారు. గాయపడిన వారికి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. కాగా ఈ ఘటన జరిగిన వెంటనే త్రివేణి సంగమం ఘాట్ ను మూసివేశారు. ఈ ఘాట్ కు భక్తులు రావద్దని, ఇతర ఘాట్ లలో పుణ్య స్నానాలు ఆచరించాలని మైకులలో ప్రచారం చేశారు.

మిగతా 2లో




## నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి ...

- ఇస్రో వందో ప్రయోగం జీఎస్‌ఎల్‌వీ-ఎస్15విజయవంతం..
- నావిగేషన్ ఉపగ్రహం ఎన్‌వీఎస్-02ను మోసుకెళ్లిన జీఎస్‌ఎల్‌వీ
- సరిగ్గా 19 నిమిషాల తర్వాత కక్ష్యలో ప్రవేశపెట్టిన వైనం
- వంద ప్రయోగాలతో సరికొత్త మైలురాయిని చేరుకున్న ఇస్రో
- ఇప్పటి వరకు 548 శాటిలైట్ల ప్రయోగం

2లో

## ఏపీ, తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

- ఫిబ్రవరి 3న ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల
- ఫిబ్రవరి 27న పోలింగ్ మార్చి 3న చేపట్టనున్న ఓట్ల లెక్కింపు
- తెలుగు రాష్ట్రాల్లో మూడు చొప్పున ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికలు



2లో



## నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్‌కు కేబినేట్ ఆమోదం

- క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వయంసమృద్ధి లక్ష్యం
- రూ.16,300 కోట్ల వ్యయంతో ఈ మిషన్
- సమాచార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి

న్యూఢిల్లీ,జనవరి29ప్రజావినికిడి
క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వయంసమృద్ధి లక్ష్యంగా నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.16,300 కోట్ల వ్యయంతో ఈ మిషన్ అమలు చేయాలని నిర్ణయించింది. మిగతాది 2లో...

## పంచాయితీ ఎన్నికలపై కసరత్తు





### ఫిబ్రవరి 2 తరవాత రిపోర్ట్ ఆధారంగా కేబినేట్ చర్చ
### - మంత్రులు, అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్,జనవరి 29ప్రజావినికిడి
పంచాయతీ ఎన్నికలకు సర్కారు కసరత్తును ముమ్మరం చేసింది. ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. అయితే కులగణనకు సంబంధించిన నివేదిక ఇప్పటికే పూర్తయిందని తెలుస్తోంది.

## పరువు కోసమే హత్య

- యువకుడిని హతమార్చి రాత్రంతా కారులో నిందితుల షికారు
- ఆరుగురు నిందితులను రిమాండ్‌కు తరలించిన పోలీసులు



## ఆన్‌లైన్ మోసల గుట్టురట్టు



## పిజి మెడికల్ సీట్లలో స్థానిక కోటా చెల్లదు

### కోర్టు సంచలన తీర్పు

న్యూఢిల్లీ :జనవరి 29(ప్రజావినికిడి
రాష్ట్ర కోటా కింద పోస్ట్ గ్రాడ్యుయేట్ (పిజి) వైద్య కోర్సుల్లో సీట్లకు నివాస ఆధారిత రిజర్వేషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసింది. అది రాజ్యాంగంలోని అధికరణం 14కు విరుద్ధం అని కోర్టు స్పష్టం చేసింది. వివిధ రాష్ట్రాలకు గతంలో కేటాయించిన 50శాతం కోటాల కింద పిజి వైద్య కోర్సుల్లో ప్రవేశం ప్రతిభ ఆధారంగా అంటే నీట్ స్కోర్లపై మాత్రమే జరగవలసి ఉంది కనుక కోర్టు తీర్పు కీలకమైనది. భారత పౌరు లు, నివాసులుగా 'మనకు ఎక్కడైనా నివాసం ఎంచుకునే హక్కు ఉన్నది. భారత్ వ్యాప్తంగా విద్యా సంస్థల్లో ప్రవేశాన్ని ఎంచుకునే హక్కును కూడా రాజ్యాంగం మనకు కల్పిస్తోంది' అని న్యాయమూర్తులు హృషీకేశ్ రాయ్, సుధాం శు ధులియా, ఎస్‌విఎన్ భట్టితో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. 'మనం అంతా భారత భూ భాగంలో స్థానికులమే. ప్రొవిన్షియల్ లేదా రాష్ట్ర స్థానికత అనేది ఏదీ లేదు, ఒకే ఒక స్థానికత ఉన్నది. మనం అంతా భారత్ వాసులం. భారత్‌లో ఎక్కడైనా నివా సం ఎంచుకునే, దేశంలో ఎక్కడైనా వర్తకం, వృత్తి చేసే హక్కు మనకు ఉన్నది' అని కోర్టు వెల్లడించింది.



# మహా కుంభమేళాలో తొక్కిసలాట

(మొదటి పేజీ తరువాయి)

ఇది ఇలా ఉంటే . ఈ ఘటన పట్ల ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. సమగ్ర విచారణకు ఆదేశించింది. సమాచారం అందిన వెంటనే పోలీసులు, విపత్తు నిర్వహణ సిబ్బంది రంగంలోకి దిగారు. సహాయక చర్యలు చేపట్టారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ మహాకుంభ మేళాలో సంగం ఒడ్డున జరిగిన తొక్కిసలాటపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. సంగం, అఖారా మార్గ్ వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉందని తెలిపారు. ప్రజలు పుకార్లను నమ్మవద్దని విజ్ఞప్తి చేస్తూ, పోలీసులు, పరిపాలనా యంత్రాంగం అప్రమత్తంగా పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. భక్తులు ఎక్కడ ఉన్నా అక్కడే స్నానం చేయొచ్చని, ప్రత్యేకంగా త్రివేణి సంగమం వద్దకే రావాల్సిన అవసరం లేదని సీఎం యోగి తెలిపారు.



### ఏకంగా 8 కోటి పుణ్య స్నానాలు..

మీడియాతో మాట్లాడిన సీఎం యోగి ఆదిత్యనాథ్.. మహాకుంభం మేళాలో నిన్న ఒక్కరోజే 5.5 కోట్ల మంది పవిత్ర స్నానం చేశారని వెల్లడించారు అలాగే మోనీ అమావాస్య సందర్భంగా సుమారు 10 కోట్ల మంది భక్తులు రానుండటంతో రద్దీ వల్ల సంగం వద్ద ఒత్తిడి పెరిగిందని చెప్పారు. పరిపాలనా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తోందని, భక్తుల భద్రత కోసం అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. బుధవారం ఉదయం అఖారా మార్గ్‌లోని బారికేడ్లను దాటేందుకు ప్రయత్నించిన భక్తుల కారణంగా తొక్కిసలాట జరిగిందని సీఎం యోగి వివరించారు. ఈ ఘటనలో కొందరు భక్తులు గాయపడగా, వారిని వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందించినట్లు తెలిపారు. స్థానిక పరిపాలనా అధికారులు భద్రతా చర్యలు మరింత కట్టుదిట్టం చేశారని చెప్పారు. ఇక నేటి ఉదయానికే వివిధ ఘాట్ లలో సుమారు ఎనిమిది కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించారన్నారు.

ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాలో తొక్కిసలాటతో అఖాడా పరిషత్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. మౌని అమావాస్య సందర్భంగా అమృత స్నానాలు ఆచరించాలన్న నిర్ణయాన్ని రద్దు చేసుకుంటున్నట్లు పరిషత్ అధ్యక్షుడు రవింద్ర పూరి వెల్లడించారు. వసంత పంచమి రోజున స్నానానికి రావాలని విజ్ఞప్తి చేశారు. నాగసాధువులు, అఖడాలు తమ తమ గుడారాలలోనే ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. "ఈ సంఘటన జరిగినందుకు మేము బాధపడుతున్నాము. వేలాది మంది భక్తులు మా వెంట ఉన్నారు%ॐ% ప్రజల ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకుని, ఈ రోజు స్నానంలో అఖాడా పరిషత్ పాల్గొనకూడదని నిర్ణయించుకున్నాం. ప్రజలకు నా విజ్ఞప్తి, ఈ రోజు కాకుండా వసంత పంచమి రోజు స్నానానికి రావాలి" అని పూరి చెప్పారు.

### రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి..

ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ప్రయాగ్జ్ మహా కుంభమేళాలో తొక్కిసలాట ఘటన బాధాకరం. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా అని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందిస్తూ, ఈ ఘటన కలచివేసిందని, అక్కడి పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటోన్నానని అన్నారు. మృతుల కుటుంబాలకు సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. "ప్రయాగ్జ్ మహా కుంభమేళా లో చోటుచేసుకున్న విషాదం తీవ్ర విచారకరం. ఈ ఘటనతో తమ ప్రియమైన వారిని కోల్పోయిన భక్తులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా. బాధితులకు స్థానిక యంత్రాంగం అన్నివిధాలా సాయం చేస్తోంది. దీని గురించి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తోనూ మాట్లాడా. రాష్ట్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాఅని ట్వీట్ చేశారు.

### నిర్వహణ లోపంతోనే తొక్కిసలాట -రాహుల్ గాంధీ

ఈ ఘటన పట్ల లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధినేత మల్లికార్జున్ ఖర్గే స్పందించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. గాయపడ్డ వాళ్లు వేగంగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారికి మెరుగైన వైద్య సహాయాన్ని అందజేయాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి సూచించారు. నిర్వహణ లోపతే దీనికి కారణమని రాహుల్ గాంధీ, ఖర్గే వ్యాఖ్యానించారు. అమృత్ స్నాన్ చేయడానికి దేశం నలుమూలల నుంచి కోట్లాదిమంది భక్తులు వస్తారని తెలిసి కూడా అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించారు. సామాన్య భక్తుల కంటే వీఐపీల సేవలో అధికారులు తరించారని విమర్శించారు. మహా కుంభమేళా ముగియడానికి ఇంకా చాలా సమయం ఉందని, అమృత్ స్నాన ఘడియలు, తేదీలు ఇంకా ఉన్నాయని, ఇలాంటి తప్పులు పునరావృతం కాకుండా ముందు జాగ్రత్తలను తీసుకోవాలని రాహుల్ గాంధీ సూచించారు. వీఐపీ కల్చర్‌కు ఫుల్ స్టాప్ పెట్టాలని, సామాన్యులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. క్షతగాత్రులకు వీలైనంత సహాయం అందజేయాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

### ప్రత్యేక రైళ్లు.. బస్సులు రద్దు

మౌని అమావాస్య సందర్భంగా కుంభమేళా లో విపరీతమైన రద్దీ కారణంగా తొక్కిసలాట తో దీనదయాళ్ ఉపాధ్యాయ్ జంక్షన్ నుంచి ప్రయాగ్ రాజ్ వెళ్లడానికి ఏర్పాటుచేసిన ప్రత్యేక రైళ్లను నిలిపివేసినట్లు పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ రైల్వే డివిజన్ కమర్షియల్ మేనేజర్ మనీష్ కుమార్ తెలిపారు. అధికారుల నుంచి తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు సాధారణ రైళ్లు మాత్రమే ప్రజలకు అందుబాటులో ఉంటాయని అన్నారు.

పుణ్యస్నానాలు ఆచరించేందుకు త్రివేణి సంగమం ఘాటు భక్తులు వస్తున్న వాహనాలు, బస్సులను ప్రయాగ్జ్ సరిహద్దుల్లో 24 గంటల పాటు నిలిపివేశామన్నారు జిల్లా మేజిస్ట్రేట్ దినేష్ చంద్ర పేర్కొన్నారు. కుంభమేళా ప్రాంతంలో ఇప్పటికే పది కోట్ల మంది ప్రజలు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తుండడంతో 24 గంటల పాటు ఇతరులను అనుమతించట్లేదని పేర్కొన్నారు. మరోవైపు.. ఇతర ప్రాంతాల నుంచి ప్రయాగ్ కు వస్తున్న రైలు సర్వీస్ లను ఆపివేయలేదని భారతీయ రైల్వే అధికారులు తెలిపారు అయితే ప్రయోగలో రద్దీ దృష్ట్యా దీన్ దయాళ్ స్టేషన్ లోనే నిలిపివేస్తున్నామన్నారు.. ఇక్కడ పరిస్థితి చక్కబడిన తర్వాతే రైళ్లను ప్రయోగకు నడుపుతామన్నారు.. ఇక తిరుగు ప్రయాణం కోసం ప్రయాగ్రాజ్ నుంచి భక్తులను తిరిగి తీసుకువెళ్లేందుకు అదనంగా దాదాపు 360 ప్రత్యేక రైళ్లను ఏర్పాటుచేశామన్నారు. రైల్వేస్టేషన్లో రద్దీని ఎప్పటికప్పుడు నివారించడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు భద్రతా నియమాలు పాటించి తమతో సహకరించాలని కోరారు.

## నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి

అమరావతి,జనవరి 29ప్రజావినికిడి

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో బుధవారం ఓ సరికొత్త మైలురాయిని చేరుకుంది. రెండోతరం నావిగేషన్ శాటిలైట్‌ను విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఇస్రోకు ఇది వందో ప్రయోగం. శ్రీహరికోటలోని సతీశ్‌ధావన్ స్పేస్ సెంటర్ (షార్)లోని రెండో లాంచ్‌ప్యాడ్ నుంచి ఈ తెల్లవారుజామున 6.23 గంటలకు నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి దూసుకెళ్లిన జియోసింక్రనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్-ఎఫ్ 15 (జీఎస్ఎల్‌వీ-ఎఫ్ 15).. తాను మోసుకెళ్లిన ఎన్‌వీఎస్-02 ఉపగ్రహాన్ని సరిగ్గా 19 నిమిషాల తర్వాత 322.93 కిలోమీటర్ల దూరంలోని కక్ష్యలో విజయవంతంగా ప్రవేశపెట్టింది.ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ మాట్లాడుతూ.. ఇస్రో ఇప్పటి వరకు 100 ప్రయోగాల్లో ఆరు జనరేషన్లకు చెందిన 548 శాటిలైట్లను ప్రయోగించినట్టు తెలిపారు. వీటి మొత్తం బరువు 120 టన్నులని పేర్కొన్నారు. వీటిలో 433 విదేశీ ఉపగ్రహాలు ఉన్నట్టు వివరించారు. ఇస్రో ప్రయోగించిన ఉపగ్రహాల్లో మూడు చంద్రయాన్ మిషన్లు, మార్స్ ఆర్బిటర్ మిషన్, ఆదిత్య ఎల్1, ఒకే ప్రయోగంలో 104 శాటిలైట్లు, నావిగేషన్, భూ పర్యవేక్షణ ఉపగ్రహాలు ఉన్నట్టు తెలిపారు.కాగా, తాజాగా కక్ష్యలో ప్రవేశపెట్టిన ఎన్‌వీఎస్-02 ఉపగ్రహం ఇస్రో శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన స్వదేశీ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ. దీని బరువు 2,250 కిలోలు. ఇస్రో చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన వి.నారాయణన్‌కు ఇది మొదటి ప్రయోగం. వ్యవసాయంలో సాంకేతికత, విమానాల నిర్వహణ, మొబైల్ పరికరాల్లో లొకేషన్ తదితర సేవలను ఈ ఉపగ్రహం అందిస్తుంది.

## ఏపీ, తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

అమరావతి,జనవరి 29ప్రజావినికిడి

ఏపీ, తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. ఫిబ్రవరి 3న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. ఫిబ్రవరి 27న పోలింగ్ ఉంటుంది. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను రిలీజ్ చేసింది. కాగా, రెండు తెలుగు రాష్ట్రాల్లో మూడు చొప్పున ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణలో మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ నియోజక వర్గానికి ఎన్నికలు నిర్వహించనున్నారు. అదే స్థానంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా జరగనున్నాయి. వీటితో పాటు వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గానికి కూడా ఎన్నికలు నిర్వహించనున్నారు. అటు ఏపీలో ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి. అలాగే శ్రీకాకుళం-విజయనగరం-విశాఖపట్నం ఉపాధ్యాయ నియోజక వర్గానికి ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది.

# పరువు కోసమే హత్య

యువకుడిని హతమార్చి
100 కిలోమీటర్లు రాత్రంతా
కారులో షికారు చేసిన నిందితులు
ఆరుగురు నిందితుల
రిమాండ్‌కు తరలింపు
హత్యకు ఉపయోగించిన
కారు, కత్తి, ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం
యువకుడిని హతమార్చి రాత్రంతా
కారులో నిందితుల షికారు
ఆరుగురు నిందితులను రిమాండ్‌కు
తరలించిన పోలీసులు




సూర్యాపేట: ప్రజావినికిడి

పరువు కోసం నిండు ప్రాణాన్ని బలి తీసుకున్నారు. పెద్దలను కాదని కులాంతర వివాహం చేసుకున్న ఓ యువకుడి ప్రాణాలను పరువు నిలబెట్టుకునేందుకు నాయనమ్మ రాసిన రక్త చరిత్ర రెండు రోజుల క్రితం యువకుడు వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటిని హతమార్చిన ఘటన తెలిసిందే. ఈ హత్య కేసులో నిందితులను సూర్యాపేట రూరల్ పోలీసులు రెండు రోజుల్లోనే ఛేదించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పి సన్‌ప్రీత్ సింగ్ వెల్లడించారు. సూర్యాపేట పట్టణంలోని మామిళ్లగడ్డకు చెందిన కృష్ణ అలియాస్ బంటిని పిల్లలమర్రి గ్రామానికి చెందిన భార్గవి వివాహం చేసుకుంది. మనుమరాలు భార్గవి కులాంతర వివాహం చేసుకున్న నాటి నుంచి నాయనమ్మ కోట్ల బుచ్చమ్మ ఎలాగైనా బంటిని హతమార్చాలని మనుమళ్లకు పదే పదే చెప్పింది. మనుమళ్లతో పాటు ఆమె కుమారుడు సైదులుకు కూడా చెప్పడంతో తండ్రి, కుమారులు ఎలాగైనా బంటిని హతమార్చాలని రెండు నెలలుగా ప్లాన్ చేస్తూనే ఉన్నా రు.బంటి భార్గవిని వివాహం చేసుకొని సూర్యాపేట పట్టణంలో నివాసం ఉంటున్నాడు. భార్గవి కు టుంబ సభ్యులు మనసులో పెట్టుకుని బంటిని ఎ లాగైనా చంపేయాలని ప్లాన్ ప్రకారం హత్యచేశా రు. హత్యకు ఉపయోగించిన కారు, కత్తి, ఐదు సె ల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బంటిని హత్య చేసిన వారిలో భార్గవి తండ్రి కోట్ల నవీన్, సూర్యాపేట పట్టణంలోని తాళ్లగడ్డకు చెం దిన రౌడీషీటర్ బైరు మహేష్, కోట్ల సైదులు, కోట్ల వంశీ, కోట్ల బుచ్చమ్మ, నల్లగొండ పట్టణానికి చెం దిన నువ్వుల సాయిచరణ్ బంటిని హత్య చేశారు. వీరిపై ఎస్సి, ఎస్టి అట్రాసిటీ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. మూడుసార్లు స్కెచ్ ఫెయిల్ అయిన తర్వాత మహే ష్, నవీన్, వంశీ.. మహేష్ పొలం వద్ద కలుసుకుని ఈసారి ఎలాగైనా చంపాలని నిర్ణయించుకుని ఎట్టకేలకు ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. ఈ కేసును ఛేదించిన డిఎస్పి రవి, రూరల్ సిఐ రాజశేఖర్, ఎస్ఐ బాలు నాయక్, సిబ్బంది కృష్ణ, కరుణాకర్, ఉమామహేష్, వేణును ఎస్పి అభినందించారు.

## నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్‌కు కేబినేట్ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన క్యేంద్ర క్యాబినెట్ ఆర్థిక వ్యవహారాల కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారంనాడు మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వావలభనం సాధించడం, ఖనిజాల దిగుమతులపై ఆధారపడటం తగ్గించడం కేంద్రం లక్ష్యమన్నారు. ఈ రంగంలో ఎదురవుతున్న సవాళ్లను సమర్థవంతంగా అధిగమించేందుకు ప్రభుత్వం గత రెండేళ్లుగా పలు చర్యలు తీసుకుందన్నారు. ఈ రంగంలో స్వావలంభన సాధించాలనే విజన్‌కు అనుగుణం గా 2024-25 బడ్జెట్‌లో క్రిటికల్ మినరల్ మిషన్ ఏర్పాటును ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారని గుర్తు చేశారు. అరుదైన ఖనిజ వనరులు ఉన్న దేశాలతో వాణిజ్యాన్ని మెరుగుపరచుకోవడం, దేశీయంగా ఖనిజ నిల్వల అభివద్ధికి దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేటీ కంపెనీలను నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ ప్రోత్సిహిస్తుందని మంత్రి చెప్పారు. మన దేశంలో, ఆఫ్‌షోర్ ప్రదేశాల్లో కీలకమైన ఖనిజాల అన్వేషణను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ మిషన్‌ను చేపట్టనుంది. అరుదైన ఖనిజాల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం, ఈ రంగంలో దేశ స్వావలంబనను సాధించడమే ఈ మిషన్ లక్ష్యమన్నారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు ప్రైవేటు కంపెనీలు ఈ తరహా వనరులు అధికంగా ఉన్న దేశాలతో వాణిజ్యాన్ని మెరుగుపరచడంతో పాటు దేశీయంగా అరుదైన ఖనిజ నిల్వల్ని అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. మరోవైపు, సి హెచ్‌వీ మొలాసిస్ నుంచి ఉత్పత్తి చేసే ఇథనాల్ ధర లీటర్‌కు రూ.56.28 నుంచి రూ.57.97కు పెంచేందుకు ఆమోదం తెలిపినట్లు వైష్ణవ్ వెల్లడించారు. అలాగే, బి హెవీ మొలాసిస్ నుంచి ఉత్పత్తి చేసే ఇథనాల్, చెరకు రసం/చక్కెర/చక్కెర సిరప్ నుంచి ఉత్పత్తి చేసే ఇథనాల్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పులు చేయలేదన్నారు. పెట్రోల్‌లో ఇథనాల్‌ను కలపాలన్న లక్ష్యానికి అనుగుణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# పంచాయితీ ఎన్నికలపై కసరత్తు

**ఫిబ్రవరి 2 తరవాత రిపోర్ట్ ఆధారంగా కేబినేట్ చర్చ - మంత్రులు, అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష**

(మొదటి పేజీ తరువాయి)

ఈ లెక్కన బీసీలకు 42 శాతం సీట్లు రిజర్వ్ అయ్యే అవకాశం ఉందని సమాచారం. మగ్ర కులగణనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం మంత్రులు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాతీయ స్థాయిలో తెలంగాణ నిర్వహించిన సమగ్ర కులగణన సర్వే ప్రశంసలు అందుకుందని సీఎం చెప్పారు. సర్వేను విజయవంతంగా పూర్తి చేసిన అధికారులకు సీఎం అభినందనలు తెలిపారు.సర్వేకు సంబంధించిన ముసాయిదా నివేదిక సిద్ధమైందని, ఫిబ్రవరి 2వ తేదీ నాటికి కేబినెట్ సబ్ కమిటీకి సమర్పిస్తామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ సమావేశానికి రేవంత్‌తో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి సహా పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఫిబ్రవరి 2 తరువాత ఇప్పటికే పంచాయితీల్లో గతేడాది 2024, ఫిబ్రవరి1న సర్పంచ్ పదవీకాలం ముగియగా.. ప్రత్యేక అధికార పాలన వచ్చింది. రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే 15 రోజుల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహిం చేందుకు ఎన్నికల కమిషన్ సిద్ధంగా ఉంది. ఈ మేరకు ఓటర్ల జాబితాలను సైతం సిద్ధం చేసిన విషయం తెలిసిందే. పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రస్తుతం స్పెషల్ ఆఫీసర్ల పాలనలో ఉన్నాయి. దీంతో ప్లలెలకు కేంద్రం నుంచి గ్రాంట్లు రావడం లేదు. త్వరగా ఎలక్షన్లు నిర్వహిస్తే కేంద్రం నిధులు వస్తాయి. ఫిబ్రవరి 2న కేబినెట్ సబ్ కమిటీకి రిపోర్టు అందితే.. ఆ నివేదికపై చర్చించేందుకు రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై దానిని ఆమోదిస్తుంది. తర్వాత బీసీ గణనకు సంబంధించిన బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి రిజర్వేషన్లు ఖరారు చేసే అవకాశం ఉంటుంది. అదే సమయంలో ఎలాంటి అడ్డంకులు రాకుండా ఉండేందుకు న్యాయనిపుణులతో రివ్యూ చేయించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రకియను ఫిబ్రవరి రెండో వారంలోగా నిర్వహించాలని నెలాఖరులోగా పంచాయతీ ఎన్నికలు పూర్తి చేయాలని భావిస్తున్నట్టు ప్రచారం సాగుతోంది. ఫిబ్రవరి 2లోపు డెడికేషన్ కమిషన్ రిపోర్టు ఇవ్వనుంది. రిపోర్టు వచ్చిన తర్వాత మరోసారి అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించనున్నారు. మరోవైపు ఫిబ్రవరిలోనే పంచాయితీ ఎన్నికలు నిర్వహించాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ సమావేశంలో పంచాయితీరాజ్ ఎన్నికలపై ఓ నిర్ణయం తీసుకుంటారని అంతా భావించారు. కానీ పంచాయతీ ఎన్నికలపై తెలంగాణ ప్రభుత్వం తర్జన భర్జనకు గురవుతోంది. ఫిబ్రవరి 2 లోపు కేబినెట్ సబ్ కమిటీకి అందిస్తామని డెడికేషన్ కమిషన్ ప్రభుత్వానికి తెలిపింది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 2 తరువాత మరోసారి సమావేశమై పంచాయతీ ఎన్నికలపై ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుకు ఉన్న అవకాశాలను ప్రభుత్వం అన్వేషిస్తోంది. రిజర్వేషన్లపై పాత పద్ధతిలోనే వెళ్లాలా లేక న్యాయ స్థానాలలో పెంచుకునే అవకాశం పొందాలా అనేదానిపై సర్కార్ తర్జన భర్జనకు గురవుతోంది. న్యాయ నిపుణుల సలహా మేరకు ముందుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే పంచాయితీల్లో గతేడాది 2024, ఫిబ్రవరి1న సర్పంచ్ పదవీకాలం ముగియగా.. ప్రత్యేక అధికార పాలన వచ్చింది. రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే 15 రోజుల్లో ఎలక్షన్స్ నిర్వహిస్తామని ఎన్నికల సంఘం అధికారులు చెబుతున్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
గురువారం 30 జనవరి 2025

# మొగలిగిద్ద మండలాన్ని ఇస్తే స్వాగతిస్తాం..!

**మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి..**

**మొగిలిగిద్ద మండలం చేయడానికి ఆనాడు ఉద్యమం చేసింది ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**మొగిలిగిద్ద మండలాన్ని చేయకపోతే ప్రజలు క్షమించరు..**

**చించోడు, మొగిలిగిద్ద మండలాలను ప్రకటించాల్సిందే..**

**మండలాలు ప్రకటిస్తే రెండింటికి.. రెండు కోట్ల చెక్కులు వేదికపైనే ముఖ్యమంత్రికి ఇస్తా..**

**ఎమ్మెల్యే శంకర్ మొగలిగిద్ద ఆందోళన వీడియోలను విడుదల చేసిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి..**

**షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణంపై ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు..**

**మండలం ప్రకటించకపోతే పరిస్థితులు వేరేలా ఉంటాయి.. మొగలిగిద్ద గ్రామస్తుల హెచ్చరిక..**



ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ నియోజకవర్గంలో మొగలిగిద్ద,చించోడు గ్రామాలను రెండు మండలాలుగా ప్రకటించకపోతే చరిత్ర క్షమించదని ప్రజలు ఊరుకోరని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.బుదవారం షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మొగిలిగిద్ద గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.
గతంలో మొగిలిగిద్ద మండల డిమాండుతో ప్రస్తుత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఉద్యమం చేశారని, ఆనాడు ఎమ్మెల్యే శంకర్ ఉద్యమ సమయంలో మాట్లాడిన మీడియా వీడియోలను విడుదల చేశారు.మండలం చేయమంటే గత ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్, ముఖ్యమంత్రి కెసిఆర్ ఎందుకు నాన్చుతున్నారని మండలాలు ఏమైనా వారి అబ్బ సొత్తతా అని తీవ్ర పదజాలాలు ఆనాడు వారిపై ఎమ్మెల్యే శంకర్ ఉపయోగించారని మరి ఈనాడు మండలం చేయకపోతే ప్రజలు క్షమిస్తారా? అని ప్రశ్నించారు.గత పది ఏళ్లలో మండలాలు చేయకపోవడం తమ పొరపాటుగా చెప్పినప్పుడు మరియు ఇప్పుడు అధికారంలో ఉన్న ఎమ్మెల్యే శంకర్ మండలాల కేటాయింపు కోసం కృషి చేయాల్సిందేనని సూచించారు. ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి స్వయంగా మొగిలిగిద్ద గ్రామానికి వస్తున్న శుభ తరుణం ఇదని ఇలాంటి కీలక సమయాల్లో మండలం ఇవ్వాలని అది కూడా చించోడు, మొగిలిగిద్ద రెండింటిని మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.150 ఏళ్ల చరిత్ర గల ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం కోసం రావడం తాను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని చెప్పారు.ఇందులో ఎలాంటి రాజకీయం లేదని ప్రజల పక్షాన వారి గొంతుకనై ఈ విషయాన్ని మీడియా సమావేశం ద్వారా తెలుపుతున్నానని నవీన్ రెడ్డి స్పష్టం చేశారు. గత ఉద్యమ సమయంలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న వీర్లపల్లి శంకర్ మాటలకు ఎంతోమంది స్థానికులు తమ పదవులకు రాజీనామాలు కూడా చేశారని మండలాలు ఇవ్వాల్సిందేనని ఆందోళనలు ఉధృతం చేశారని ఇప్పుడు మాట తప్పితే,పరిస్థితి వేరేలా ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియా ద్వారా తమ డిమాండ్ ను స్వీకరించి



ఇక్కడికి వచ్చిన సమయంలో మండలాలు ప్రకటించాలని ఒకవేళ రెండు మండలాలు ప్రకటిస్తే చెరో మండలానికి ఒక కోటి రూపాయల చొప్పున రెండు కోట్లు చెక్కుల ద్వారా ఇస్తానని స్పష్టం చేశారు. మొగిలిగిద్ద గ్రామానికి వరాల జల్లు కురిపిస్తారని ప్రజలు ఆశిస్తున్నారని ఈ వరాల జల్లులో మండలాలు కచ్చితంగా ఉంటాయని తాను ప్రధానంగా విశ్వసిస్తున్నానని అన్నారు.

### కళాశాల నిర్మాణం పేరుతో వీర్లపల్లి శంకర్ సొంత బిల్డప్..

ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణం పేరుతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బిల్డప్ ఇస్తున్నారని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మీడియా సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. కళాశాల నిర్మాణానికి ఎన్ని కోట్లు ఖర్చయితాయి ? ఎంతమంది చందాలు ఇస్తున్నారు? లక్షల్లో చందాలు ఇస్తున్న వారు ఏమి ఆశించి ఇస్తున్నారు అని నవీన్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు.మీడియా సమావేశం సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణం పై విరుచుకుపడ్డారు. ప్రభుత్వం వద్ద నిధులు లేవా అంత దినావస్థ స్థితిలో ప్రభుత్వం ఉందా? ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం కట్టడానికి ప్రభుత్వ అనుమతి ఉందా ? అంటూ నవీన్ కుమార్ రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. కళాశాల భవన నిర్మాణానికి చందాలు ఇస్తున్న పారిశ్రామికవేత్తలు వ్యాపార వర్గాలు ఏమి ఆశించి ఇస్తున్నారని పలు అనుమానాలు వ్యక్తం చేశారు.స్వస్తిక్, సౌత్ గ్లాస్ లాంటి వివాద పరిశ్రమల యాజమాన్యం లక్షలాది రూపాయల విరాళాలు ఇవ్వడం వెనుక మతలబు ఏమిటని ప్రశ్నించారు. సౌత్ గ్లాస్ పరిశ్రమలో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఎంత సాయం చేశారు ప్రభుత్వం తరపున ఎమ్మెల్యే శంకర్ ఎంత సాయం చేయించారు ఏ లాభం లేకపోతే ఎమ్మెల్యే కడుతున్న భవనానికి పారిశ్రామికవేత్తలు లక్షలాది రూపాయల చెక్కులు విరాళంగా ఇస్తారని అనుమానాలు వ్యక్తం చేశారు.కళాశాల నిర్మాణం పై తాను వ్యతిరేకం కాదని, ప్రభుత్వం వద్ద నిధులు లేకపోతే ఇంత దిగజారిన స్థితిలో ఉందా అని ప్రశ్నించారు. తనలాంటి వాళ్లు కూడా చందాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని కాకపోతే అది డబ్బుల రూపంలో కాకుండా వస్తు రూపంలో ఇవ్వడానికి సిద్ధమని అన్నారు. విరాళాల పేరిట ఇదోక వ్యాపారంగ మారిందని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి తీవ్ర సంచలన వ్యాఖ్యలు చేశారు.

### మొగిలిగిద్ద గ్రామస్తుల హెచ్చరిక

మొగలిగిద్ద గ్రామానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తమ మనస్ఫూర్తిగా స్వాగతం పలుకుతున్నామని అయితే తమ గ్రామాన్ని మండలంగా ప్రకటించకపోతే మాత్రం తీవ్ర పరిణామాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే శంకర్ ఎదుర్కోవాల్సి ఉంటుందని మొగలిగిద్ద గ్రామ నాయకులు రాధాకృష్ణ, గుట్ట రాజులు హెచ్చరించారు. ఎమ్మెల్సీ మీడియా సమావేశం సందర్భంగా గ్రామస్తులు మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడారు.ఎన్నో రోజులుగా తాము మండలం కోసం ఎదురుచూస్తున్నామని ఆనాడు ఎమ్మెల్యే శంకర్ వెంటనే తాము ఉన్నామని ఉద్యమంలో పాల్గొన్నామని అప్పట్లో అంజయ్య యాదవ్ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్న సమయంలో వారి దిష్టిబొమ్మలు కూడా దగ్ధం చేశామని గుర్తు చేశారు. మొగలిగిద్దను మండలంగా ప్రకటించకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించడం గమనార్హం..

## స్పందించే హృదయాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో
# వృద్ధులకు నిత్యావసర సరుకుల పంపిణీ..!





ప్రజావినికిడి,(హైదరాబాద్):
స్పందించే హృదయాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, కీర్తిశేషులు తోట వెంకటయ్య జ్ఞాపకార్థం,వారి సతీమణి,తోట వెంకట లక్ష్మమ్మ ఆర్థిక సహకారంతో, బుధవారంసాయంత్రం, వనస్థలిపురం దగ్గరి వృద్ధాశ్రమంలో 30 మంది వృద్ధులకు, నిత్యవసర వస్తువులు అలాగే పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు,బి సి హెచ్ నరసింహుడు, చెన్నకేశవుల ప్రసాద్ మాట్లాడుతూ, మారుతున్న కాల పరిస్థితులకు అనుగుణంగా,పిల్లల పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాల పేరిట,పార్టీల పేరుతో డబ్బును వృథా చేయడం కంటే, పలువురు అన్నార్తులకు సహాయం చేసి,వారి హృదయాల్లో నిలిచిపోయే విధంగా సేవా కార్యక్రమాలకు వారిని మళ్లించాలని కోరారు.తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో, హైదరాబాద్ నగరం నందు,ఇప్పటికే సంబంధిత వ్యక్తుల పేరిట,తాము వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు.సేవా కార్యక్రమాలు నిర్వహించాలనే తపన ఉండి,పని వత్తిడుల వల్ల ముందుకు రాలేనటువంటి వారికి, తమ ట్రస్టు చేయూతనిస్తుందని, ఆసక్తి కలవారు తమను, 8522907804- 9491304855 సెల్ నెంబర్ ల ద్వారా సంప్రదించవచ్చునని ట్రస్ట్ ప్రతినిధులు నరసింహుడు,ప్రసాద్ కోరారు.

## టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ ని కలిసి ఆశీర్వాదం తీసుకున్నా
### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల కిషోర్ గౌడ్



ప్రజావినికిడి, (ఎల్బీనగర్):జనవరి 29,: కొత్తపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల కిషోర్ గౌడ్ జన్మదిన రోజును పురస్కరించుకొని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్,మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ ని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా కిషోర్ గౌడ్ చేత కేక్ కట్ చేయించిన మధుయాష్కీ..స్వీట్లు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, ఆయా డివిజన్ల అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, కుట్ల నర్సింహ యాదవ్,నాయకులు జిట్టా సురేందర్ రెడ్డి, దాము మహేందర్ యాదవ్,ఖదీర్ , బండిగారి అశోక్ గౌడ్, బండిగారి శ్రీనివాస్, నరేష్,కిషన్ నాయక్, రమేష్,తోకటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబర్ పేట్ డివిజన్ లో పర్యటించిన కార్పొరేటర్



ప్రజావినికిడి,(అంబర్ పేట్): అంబర్ పెట్ డివిజన్ లోని దుర్గ నగర్,ఆజాద్ నగర్,ప్రేమ్ నగర్ లో అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ పర్యటించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ నూతన విద్యుత్ దీపాల ఏర్పాటు కొరకు దుర్గ నగర్,ఆజాద్ నగర్, ప్రేమ్ నగర్ లో స్థానిక నాయకులు స్థానిక బస్తీ ప్రజలు సంబంధిత సిబ్బంది తో కలిసి పర్యటించి ఏక్కడ నూతన స్ట్రీట్ లైట్ అవసరమోగుర్తించి ఆయా ప్రాంతాల్లో నూతన విద్యుద్దీపాలని ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఆజాద్ నగర్ ప్రేమ్ నగర్ బస్తీలలో అపరిశుభ్రంగా వున్నటువంటి ప్రాంతాలని చూసి వెంటనే సంబంధిత సిబ్బందిని పిలిపించి క్లీన్ చేయించడం జరిగింది,అలాగే అవసరమైనచోట రోడ్డు ప్యాచ్ వర్క్ పనులను చేపిస్తామని స్థానిక ప్రజలకి తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు,సిబ్బంది, వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గ, భాస్కర్,బిఆర్ఎస్ పార్టీ అంబర్ పెట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జాఫర్,పార్టీ సీనియర్ నాయకులు జగత్ సింగ్,మోహన్, శ్రీను,శ్రీకాంత్,భాష, ముస్తఫా,సంతోష్ చారి,శివ,సాంసంమ్, తదితరులు పాల్గొన్నారు

## గోల్డెన్ జూబ్లీ క్రికెట్ టోర్నమెంట్ 2025
# ఫైనల్ లో మూసారాంబాగ్ విజయకేతనం..



ప్రజావనికిడి,(అంబర్ పేట్):
తెలంగాణ వీరభద్రీయ (వీరముష్ఠి) సంఘం కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో స్వర్ణోత్సవం సందర్భంగా గోల్డెన్ జూబ్లీ క్రికెట్ టోర్నమెంట్ 2025ను జ్యోతి ప్రజ్వలనతో జాతీయ వీరభద్రీయ వీరముష్ఠి సంఘం అధ్యక్షులు కాటపల్లి రాజేశ్వర్ రావు, తెలంగాణ వీరభద్రీయ వీరముష్ఠి సంఘం కేంద్ర కమిటి అధ్యక్షులు కాటపల్లి వీరస్వామి కలిసి ప్రారంభించారు. ముందుగా వ్యవస్థాపక అధ్యక్షులు కడెం ఎల్లయ్య,డాక్టర్ పొన్నాల యాదగిరి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం కేంద్ర సంఘం అధ్యక్షులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వీరభద్రీయ (వీరముష్ఠి, నెత్తికొటాల) యువకులలో స్నేహభావం పెంపోందిచడానికి ఈ క్రికెట్ టోర్నమెంట్ ఎంతో దోహదపడుతుందని అన్నారు. యువకులలో ఇలాంటి పోటీలను నిర్వహించక పోవడం వల్లే చెడు దారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.యువకులను ఉత్తేజ పరుస్తే ఎలాంటి క్రీడా రంగాలలోనైనా రాణిస్తారని కొనియాడారు.కేంద్రం సంఘం ఆధ్వర్యంలో ఇలాంటి క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర కమిటి కార్యనిర్వాహక అధ్యక్షులు మిట్టపల్లి పోచయ్య,ప్రధాన కార్యదర్శి చెవ్వ కొండయ్య,మాజీ సలహాదారులు పొన్నాల నరహరి, కోశాధికారి కాటపల్లి రవికుమార్,కార్యదర్శి కడెం జంగయ్య ఉపాధ్యక్షులు మిట్టపల్లి పెద్ద వీరస్వామి,తుల్ల యాదయ్య, జాతీయ సంఘం కార్యదర్శి పొన్నాల శివరాజ్, కోశాధికారి కాటపల్లి గాండిస్వామి, వీరభద్రీయ వీరముష్ఠి చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ చెవ్వ విజయ్ చందర్,ప్రధాన కార్యదర్శి చెవ్వ శ్రీనివాస్ (దుబాయ్), సీనియర్ సభ్యులు కాటపల్లి బిక్షపతి, ఎడ్యుకేషన్ కమిటీ చైర్మన్ కాటపల్లి విట్టల్, జాతీయ%ఉ%కేంద్ర సంఘం అధికార ప్రతినిధులు కాటపల్లి ఎల్లేష్ (ప్రెస్),చెవ్వ చిత్తరంజన్ తదితరులు పాల్గొన్నారు.చివరి రోజు గోల్డెన్ జూబ్లీ క్రికెట్ టోర్నమెంట్ 2025 ఫైనల్ లో మూసారాబాద్ వర్సెస్ చీరాల పోటీ పడగా ఫైనల్ లో మూసారాంబాగ్ జట్టు విజయకేతనం ఎగురవేసింది.



# బీజేపీ జెండా-పేద ప్రజలకు అండ..

## రాజ్యసభ సభ్యులు యంపి డాక్టర్ కె.లక్ష్మణ్..

### చేవెళ్ల లో బీజేపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..అందే బాబయ్య..



ప్రజావినికిడి,(చేవెళ్ల):
చేవెళ్ల పట్టణంలో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా రాజ్యసభ సభ్యులు యం పి డాక్టర్ కె లక్ష్మణ్ పాల్గొని,జెండా ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల యం పి కొండా విశ్వేశ్వర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డితో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య దేపల్లి అశోక్ గౌడ్ మర్రి శశిధర్ రెడ్డి, తోకలశ్రీనివాస్ రెడ్డి . బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడుసెవెళ్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ,బీజేపీ, కార్యకర్తల గుండెల్లో సిద్ధాంతాన్ని నిత్యం ప్రేరేపిస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అయినా కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో పూర్తిగా వైఫల్యం చెందిందని,కాంగ్రెస్ ఏడాది పాలనలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని అన్నారు.బీజేపీ జెండా యువతకు,మహిళలకు,రైతులను,అణగారిన వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని ధీమా వ్యక్తం చేసారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్,కాంగ్రెస్ కు తెలంగాణాలో స్థానం లేదని,ఆ రెండు పార్టీలు ఒకటేనని ప్రజలకు పూర్తి అవగాహన అయిందని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం సాధిందబోతుందని అదేవిదంగా 2029 లో తెలంగాణా లో బీజేపీ అధికారం లోకి రాబోతుందని కార్యకర్తలకు ధీమా వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో శంకర్ నాయక్,రవి నాయక్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.


## ప్రభుత్వ పాలకులు, ఉద్యోగులు వ్యాపారులు

# ప్రజలకు ఆదర్శంగా జీవించలేరా..

### :పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ..

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
పాలకులకు, అధికారులకు అంతంత జీతభత్యాలు అవసరమా?వ్యాపారులకు నీతి, నిజాయితీలతో పనిలేదా?ప్రజలకు ఉచితంగా "ఫినాయిల్" దొరుకుతుందంటే కూడా తాగుతారా?.వ్యక్తిత్వం లేని జీవితం జీవితమే కాదు. ఆత్మీయతలను పంచలేని మనుష్యులు మనుషులే కాదు.పాలకులు, అధికారులువ్యాపారస్తులు ఎప్పుడైతే ప్రజలకు రక్షణ,జ్ఞానం,న్యాయం, సుఖశాంతులు, జీవించే అవకాశం మరియు భవిష్యత్తును అందిస్తారో,అప్పుడే సమాజంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం ఉందన్న విశ్వాసము ప్రజలకు కలుగును.ఆ తర్వాత ప్రజలే నవ సమాజ స్థాపనకు పూనుకుంటారని పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధ్యక్షుడు సదానంద రెడ్డి తన అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నాడు. డబ్బు,హొదా, అధికారము ఉంటే ఏమి చేయొచ్చో పాలకులకు, అధికారులకు, వ్యాపారులకు తెలిసినంతగా మరెవరికీ తెలియకపోవచ్చు.ఈ ముగ్గురు ఏకమైతే సమాజ అభివృద్ధి కాగలదు.అదేవిధంగా సమాజ ధ్వంసమూ కాగలదు.అయితే ఈ ముగ్గురు సమాజ అభివృద్ధి కంటే సమాజ ద్వంసానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్లుగా మన చరిత్ర చెబుతున్నది. అంటే వీరి శారీరక సుఖము,ప్రజల పాలిట శాపంగా మారుతున్నదన్నమాటవీరి కారణంగా సమాజ అభివృద్ధి దేవుడెరుగు, ఎక్కువగా విధ్వంసమే జరుగుతున్నది.వీరి నడవడికను నిశితంగా పరిశీలిస్తే.. ఉద్యోగుల కారణంగా నిర్లక్షము,అవినీతి, లంచాలు,గుండాయిజం,హత్యలు,బెదిరింపులు, బలత్కారాలు, టెర్రరిజం లాంటివి రాజ్యమేలుతున్నవి. వీరు తమ ఉద్యోగమును సక్రమంగా నిర్వర్తిస్తూ, చట్టాలను పరిరక్షించే విధంగా తమ ఉద్యోగానికి అదేవిధంగా తీసుకుంటున్న జీతానికి న్యాయం చేసినప్పుడు,వీరు సమాజ అభివృద్ధికి 50 శాతం తన వంతు సహాయం చేసిన వారగుదురు.ఇక పాలకుల విషయానికొస్తే "పాలకుల" కారణంగా అజ్ఞానము, అన్యాయము, అధర్మము,ద్వేషము, ఈర్ష,అసూయ,పగ, ప్రతీకారాలు, అహంకారము, వ్యసనాలు,వాంఛలు లాంటివి రాజ్యమేలుతున్నాయి. వీరే కదా!నవ సమాజ నిర్మాతలు.వీరే కదా! చట్టాలను తయారు చేసేది.వీరే కదా! సమాజ పోకడను నిర్ణయించేది.వీరి భాగస్వామ్యం లేకుండా ప్రజల జీవితాలు బాగుపడవు..ఇకపోతే వ్యాపారులు, ఈ వ్యాపారుల కారణంగా భూకబ్జాలు, మాఫియాలు, స్కాములు,కల్తీలు, రోగాలు,బ్రోకరిజం, మత్తు పదార్థాలు లాంటివి రాజ్యమేలుతున్నాయి.

ఇలా ఈ ముగ్గురి గురించి చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయి.ఈ అధికారులు, పాలకులు, వ్యాపారులు కుమ్మక్కై వారి స్వార్థం కోసం మోసాలు,కుట్రలు, కుతంత్రాలు, కుయుక్తులతో సమాజ అభివృద్ధి అంటూ సమాజ విధ్వంసంలో పాలుపంచుకోవడం అనేది నిజంగా క్షమించరాని తీవ్రమైన నేరమే అని పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధ్యక్షులు సదానంద రెడ్డి తన అభిప్రాయాన్ని వెలిబుచ్చుతున్నాడు.ఇక చివరగా ప్రజలు, ఈ ప్రజలు ఎలాంటి వారంటే, తల్లిదండ్రులకు సంతానం ఎలాగో పాలకులకు, అధికారులకు, వ్యాపారస్తులకు ప్రజలు కూడా సంతానము లాంటి వారే.కావున ఈ ముగ్గురు ఏదైతే ప్రజలకు అందిస్తారో, ఏదైతే అందుబాటులో ఉంచుతారో అది ప్రజలకు ఇష్టం లేకున్నా,క్రమక్రమంగా అలవాటు చేసుకుని, మెల్లమెల్లగా దానినే స్వీకరిస్తూ అందులోనే మునుగుతూ, తేలుతూ ఉంటారు.ఈ ప్రజలకు ఏదైతే అందుబాటులో ఉంటుందో దానినే ఇష్టపడుతుంటారు.అలాగే స్వీకరిస్తుంటారు. కూడాను.వీరికి కావలసిందల్లా కష్టపడకుండా సుఖపడటం. "ఉచితంగా ఫినాయిల్ దొరుకుతుందంటే కూడా ప్రజలు తాగుతారు.ఈ ఒక్క బలహీనత కారణంగా ప్రజలు..ప్రజలు గానే మిగిలిపోతుంటారు. అంతేకాక కష్టమైనా, సుఖమైనా దేవునిపై భారమేసి జీవిస్తుంటారు.ఇదే ప్రజలకు శాపంగా మారుతున్నది.కావున పాలకులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు డబ్బు సంపాదన ధ్యేయంగా కాకుండా, ఆత్మీయతలను ప్రజలకు పంచుతూ, సమాజాభివృద్ధి కోసం పాటుపడాలే కానీ, సమాజ నాశనానికి కారకులు కాకూడదని పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధ్యక్షుడు సదానంద రెడ్డి,మీడియా ముఖంగా పాలకులకు, అధికారులకు, వ్యాపారస్తులకు హెచ్చరిక సూచన చేస్తున్నాడు.కావున ఆలోచించండి,సమాజ ధ్వంసమా! లేక సమాజ అభివృద్దా!






# లాలాగూడ ఏఈ కిష్టయ్య వింత శైలి..

## -బిల్లులు కట్టిన వారికి కూడా కరెంట్ కట్ చేస్తారంట..

## -బిల్లులు పెండింగ్ లేకున్నా కరెంటు కట్ చేయడం పైసాచికత్వమా.?


## -విద్యుత్ శాఖ నియమ నిబంధనను తుంగలో తొక్కుతూ ప్రజలను వేధిస్తున్న వైనం..

**ఏఈ కిష్టయ్య సబ్ ఇంజనీర్ మల్లారెడ్డి తీరుపై ప్రజల ఆగ్రహం..**

**ప్రజలు ఫోన్ చేస్తే మీటింగ్ అంటూ ఏడిఈ..డిఈ ఫోన్ ఎత్తని వైనం..**

**ఎడిఈ..డిఈ.. బాధ్యతారహిత్యం తోనే రెచ్చిపోతున్న కిందిస్థాయి అధికారులు.. సిబ్బంది..**

**కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్న విద్యుత్ శాఖ అధికారులు..**




ప్రజావినికిడి(తార్నాక):
విద్యుత్ శాఖ అధికారులు ప్రజలపై తమ ప్రతాపాన్ని చూపిస్తున్నారు. డెవలప్మెంట్ చార్జెస్, ఓవర్ లోడ్ చార్జెస్ అంటూ ఏదో ఒక రకంగా ప్రజల నుండి ఇస్తారాజ్యంగా విద్యుత్ శాఖ బిల్లులను వసూలు చేస్తుంది ఇలా ఎక్స్ట్రా బిల్లు అంటూ అర్థం కాని పేర్లతో ప్రజల నుండి దండుకుంటున్నారన్న ఆరోపణలు జోరుగా ఉన్నాయి.బిల్లు కట్టిన, కట్టకున్న అందరికీ ఒకే పద్ధతి ఉంటుందని వ్యవహరించడం విస్మయాన్ని కలిగిస్తోంది.మేము ఏది చెపితే అదే విద్యుత్ శాఖ రూల్స్ అంటూ వ్యవహరిస్తూ వినియోగదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
తార్నాక లోని బల్లాడ్ అపార్ట్మెంట్ మెయింటెనెన్స్ కామన్ మీటర్ బిల్లు కట్టలేదని ఏకంగా అపార్ట్మెంట్ మొత్తానికే విద్యుత్ సరఫరా బంద్ చేయడం విడ్డూరంగా మారింది.ఎన్ని ఫోన్ చేసినా ఏఈ కిష్టయ్య ఇష్ట రాజ్యాంగ మాట్లాడుతున్నారని అపార్ట్మెంట్లో ఎవరు కట్టకున్న మొత్తం అపార్ట్మెంట్ కె కరెంటు సరఫరా బంద్ చేశారు. మరి అందులో ఉన్న ఇండిపెండెంట్ ప్లాట్లకు బిల్లు కట్టిన కూడా కరెంట్ కట్ చేసినారు. బుధవారం మధ్యాహ్నం దాదాపు 12 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అపార్ట్మెంట్ కు పూర్తిగా విద్యుత్ సరఫరా బంద్ చేయడంతో బిల్లు కట్టిన ఇండిపెండెంట్ ప్లాట్ల ఓనర్లు ఏఈ కిష్టయ్యకు ఫోన్ చేస్తే అపార్ట్మెంట్లో కామన్ మీటర్ బిల్లు కట్టలేదని కొంతమంది కట్టలేదని అందుకోసమే కట్ చేశామని తెలపడం విడ్డూరంగా మారింది. ఒక్కరు,ఇద్దరు బిల్ కట్టకుంటే అపార్ట్మెంట్ మొత్తానికి విద్యుత్ కట్ చేశామని బాధ్యతారాహిత్యంగా ఏఈ కిష్టయ్య,ఏడిఈ వ్యవహరించడం ఏమిటని ఎవరో కట్టకుంటే కట్టిన వాళ్ళను కూడా ఇబ్బంది పెట్టాలని విద్యుత్ శాఖ నియమనిబంధనలో ఉందా.? మరి ఉంటే దానిని ఏఈ లిఖితపూర్వకంగా ఇవ్వాలి కదా.. ఇస్తారా..ఈ తతంగమంతా ఏడిఈ, డిఈ కి తెలిసే జరుగుతుందా.? లేకుంటే ఉన్నత అధికారుల నిర్లక్ష్యంతోనే కిందిస్థాయి అధికారులు ఇలా వినియోగదారులపై రెచ్చిపోతున్నారా అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నియమ నిబంధనలు మాట్లాడే ఏఈ ఏ నిబంధనల అక్రమ అపార్ట్మెంట్లకు,అక్రమ అంతస్తులకు జిహెచ్ఎంసి పర్మిషన్ లేకుండా ట్రాన్స్ఫారంలు, విద్యుత్ మీటర్లు ఎలా ఇస్తున్నారని ఎంత స్థాయిలో లంచాలు తీసుకుంటున్నారో బహిరంగ చెప్పాలంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అనుమతులు లేని అపార్ట్మెంట్లకు లాలాగూడ విద్యుత్ శాఖ అధికారులు మీటర్లు,ట్రాన్స్ఫారాలు ఇవ్వలేదా.? ఇస్తే ఏ ప్రతిపాదికన ఇచ్చారో దాని వెనుక విద్యుత్ శాఖ నియమ నిబంధనలు ఉన్నాయా.? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా విద్యుత్ శాఖ అధికారుల వ్యవహారంతో ప్రజలలో కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేకత పెరుగుతుందని గతంలో కూడా బీఆర్ఎస్ ప్రభుత్వ సమయంలో కూడా విద్యుత్ శాఖ అధికారులు ఇస్తా రాజ్యాంగ వ్యవహరించడంతో ప్రభుత్వానికి ఎసరు పడింది.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కూడా విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ శాఖ నియమ నిబంధనలు బేఖాతర్ చేస్తూ ప్రజలను వేధిస్తున్నారు.దీనితో కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ప్రజల నుండి వ్యతిరేకత తప్పదని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన వ్యాస్ మోడల్ స్కూల్ విద్యార్థినులు..

### కుంట్లూర్ కు చెందిన రిపోర్టర్ వేముల శ్రీరాములు శ్రీలత దంపతుల కుమార్తెలు

### తమిళనాడులో జరిగే పోటీలలో వేముల యశశ్విని..యజ్ఞ ఈనెల 31 తారీఖున పాల్గొంటారు.







ప్రజావినికిడి,(పెద్ద అంబర్ పేట):
మున్సిపాలిటీ: కుంట్లూర్ జాతీయ స్థాయి పోటీలకు కుంట్లూర్ విద్యార్థినులు..పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ లోని కుంట్లూర్ కు చెందిన విద్యార్థినులు లాంగ్ది పోటీల్లో విజయం సాధించి,జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.వ్యాస్ మోడల్ స్కూల్ లో వేముల శ్రీరాములు, శ్రీలత దంపతుల కుమార్తెలు యశశ్విని, యజ్ఞ వ్యాస్ మోడల్ స్కూల్ లో చదువుతున్నారు. క్రీడలపై ఆసక్తి ఉన్న యశశ్విని,యజ్ఞ లాంగ్ది పోటీల్లో ఉత్తమ ప్రతిభ చాటుతున్నారు. ఇటీవల కాటేదాన్ రవీ బ్రిలియంట్ స్కూల్ జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయం సాధించి,జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు విరితో పాటు రామందర్ ఎంపిక కాగా వీరందరూ తమిళనాడులో జరిగే ఈ నెల 31తారీకు నుండి వచ్చే రెండవ తారీకు వరకు జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థినులను వ్యాస్ మోడల్ స్కూల్ చెర్మన్ సర్వేశ్వర్ రెడ్డి, ప్రిన్సిపాల్ విశాఖ,కోచ్ లు నీలేష్,శేఖర్ తదితరులు అభినందించారు.

## మొగలిగిద్ద గ్రామానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక సందర్భంగా స్థలాన్ని పరిశీలిస్తున్న స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..



ప్రజావినికిడి,(షాద్ నగర్):రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరక్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలో 31/1/2025 నాడు జరగబోయే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# బిఆర్ఎస్ రైతు మహా ధర్నా ఓ డ్రామా :మంత్రి కోమటిరెడ్డి







హైదరాబాద్,జనవరి 29ప్రజావినికిడి,:
బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మళ్లీ ఏం మొహం పెటుకొని నల్గొండకు వచ్చారంటూ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ రైతు మహా ధర్నా ఓ డ్రామా అని, ఆ పార్టీని ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదని, ఈ మహా ధర్నా అట్టర్ ఫ్లాప్ అయ్యిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శిం చారు. బుధవారం మంత్రి కోమటిరెడ్డి మంత్రులతో ముఖాముఖీ కార్యక్రమంలో భాగంగా గాంధీభవన్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్ రైతు మహా ధర్నాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీ సభల్లో పల్లీలు, ఐస్‌క్రీములు అమ్ముకునే అంత జనం కూడా కెటిఆర్ రైతు మహాధర్నాకు హాజరు కాలేదని మంత్రి సెటైర్లు వేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో తాను ఎక్కడ నిలబడినా గంటలో 5 వేల మంది గుమిగూడుతారని ఆయన పేర్కొన్నారు.
జిల్లాలో ఫ్లోరైడ్ మహమ్మారిని పెంచి పోషించింది బిఆర్ఎస్ పార్టీ కాదా అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా లో కాంగ్రెస్ 11 సీట్లలో విజయం సాధించిందని, ఆ దెబ్బతో ప్రజల్లో బిఆర్ఎస్ పార్టీ పట్ల ఉన్న వ్యతిరేకత బయటకు వచ్చిందన్నారు. చావు తప్పి కన్ను లొట్టపోయినట్లుగా బిఆర్ఎస్ ఉమ్మడి జిల్లాలో ఒకే ఒక్క సీటుకు పరిమితమైందని ఆయన ఎద్దేవా చేశారు. గంధమల్ల బస్వాపూర్ ప్రాజెక్టులను పడావు పెట్టి పైన కొండపోచమ్మ, మల్లన్న సాగర్ ప్రాజెక్టులను కట్టి కిందకు కాలువను కూడా వదలని మానవత్వం లేని మనిషి రూపంలో ఉన్న మృగాలు బిఆర్ఎస్ నాయకులని మంత్రి కోమటిరెడ్డి ధ్వజమెత్తారు. 300 ఎకరాల్లో నల్లగొండ జిల్లాలో మహాత్మాగాంధీ యూనివర్శిటీని తాను ఏర్పాటు చేయించానని మంత్రి తెలిపారు. పదేళ్ల పాలనలో ఏనాడు మహాత్మ గాంధీ యూనివర్శిటీని చూడని కెటిఆర్‌కు అధికారం పోయాక గుర్తు వచ్చిందని ఆయన విమర్శించారు.

**కెసిఆర్ ఫ్యామిలీ అవినీతిలో మునిగిపోయింది**

అమెరికా నుంచి వచ్చి డైరెక్ట్ ఎమ్మెల్యే అయిన కెటిఆర్ ప్రత్యేక తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన తనను విమర్శిస్తున్నారని ఆయన ఫైర్ అయ్యారు. తండ్రి చాటు కొడుకుగా కెటిఆర్, అల్లుడిగా హరీష్ రావు రాజకీయాల్లోకి వచ్చారని మంత్రి కోమటిరెడ్డి విమర్శించారు. కెటిఆర్, హరీష్ రావులకు తనను విమర్శించే స్థాయి లేదని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. కెసిఆర్ ఫ్యామిలీ అవినీతిలో మునిగిపోయిందని, ఇన్నేళ్ల రాజ కీయ జీవితంలో తన మీద ఒక్క అవినీతి మరక లేదన్నారు. పదేళ్లు అధికారం అనుభవించిన పాపానికి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు కేవలం ఒక్క సీటు మాత్రమే ఇచ్చి తగిన బుద్ధి చెప్పారని ఆయన ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష నేత పదవి కోసం కెటిఆర్, హరీష్ రావులు కొట్లాడు కుంటున్నారని ఇద్దరు కలిసి ముందు కెసిఆర్‌ను అసెంబ్లీకి తీసుకురావాలని ఆయన సూచించారు.
మూసీ ప్రక్షాళనను బిజెపి ఎందుకు అడ్డుకుంటోందని మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నించారు. అలాగే ప్రజా యుద్ధనౌక గద్దర్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఖండించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన వ్యక్తి గద్దర్ అని మంత్రి కోమటిరెడ్డి గుర్తు చేశారు. చనిపోయే వరకు ప్రజా సమస్యలపైనే పోరాటం చేసిన వ్యక్తి చనిపోతే కనీసం ప్రధాని నరేంద్ర మోడీ నివాళులు అర్పించకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాల్గొన్నారని అప్పుడు బండి సంజయ్ ఎక్కడున్నారని ఆయన ధ్వజమెత్తారు. బాధ్యతాయు తమైన కేంద్ర మంత్రి పదవిలో ఉండి ఓ మహోన్నత వ్యక్తిపై అలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని మంత్రి కోమటి రెడ్డి ఫైర్ అయ్యారు.

**అక్షర చిట్ ఫండ్ స్కాంలో రూ.500 కోట్ల కుంభకోణం**

అక్షర చిట్ ఫండ్ స్కాం అగ్రిగోల్డ్ వ్యవహారం లాంటిదేనని మంత్రి కోమటిరెడ్డి ఆరోపించారు. కెసిఆర్ ఇప్పటి వరకు అక్షర శ్రీనివాస్‌ను కాపాడుకుంటూ వచ్చారని, అక్షర చిట్ ఫండ్ స్కాం పై విచారణ జరపాలని డిజిపిని ఆదేశించామని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. సిఎం తో మాట్లాడి అక్షర చిట్ ఫండ్స్ స్కాంకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు. పేరాల శ్రీనివాస్ రావు అనే వ్యక్తి ఎర్రబెల్లి దయాకర్ రావుకు, కెసిఆర్‌కు చుట్టం కావడం వల్లే ఇన్నాళ్లు కాపాడారని, రూ. 500 కోట్ల స్కాంకు పాల్పడ్డారని మంత్రి ఆరోపించారు.

### మరుగుజ్జు కుటుంబానికి మంత్రి భరోసా

%మరుగుజ్జు కుటుంబానికి మంత్రి కోమటిరెడ్డి భరోసా ఇచ్చారు. రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఇళ్లు కావాలని మలక్‌పేట్‌కు చెందిన మరుగుజ్జు కుటుంబం దరఖాస్తు చేసుకుంది. గతంలో దరఖాస్తు చేసినా ఏ ఒక్క పథకం రాలేదని వారు వాపోయారు. న్యాయం చేయాలని వారు మంత్రిని వేడుకున్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కోమటిరెడ్డి వారికి న్యాయం చేస్తామని హామీనిచ్చారు. మంత్రులతో ముఖాముఖీ కార్యక్రమంలో భాగంగా మొత్తం 799 దరఖాస్తులు వచ్చాయి.

## మిర్చికి నిప్పు పెట్టిన దుండగులు

### పంట కాలిపోవడంతో రైతుల లబోదిబో

జోగులాంబ గద్వాల జనవరి 29ప్రజావినికిడి,:
ఆరుగాలం కష్టపడి అప్పు చేసి పండించిన మిర్చి పంట రైతు కండ్లముందే కాలిపోయింది. పంట చేతికొస్తే కష్టాలు తీరుతాయని నమ్మిన ఆ రైతు కంట్లో చివరికి కన్నీరే మిగిలింది. గుర్తు తెలియని దండగుల దుశ్చర్యతో రైతు కుటుంబం భోరున విలపించింది. దుండగులు నిప్పు పెట్టడంతో 10 క్వింటాళ్ల మిర్చి అగ్నికి ఆహుతయ్యింది. ఈ విషాదకర సంఘటన జోగులాంబ గద్వాల జిల్లాలోని అయిజ మండలం తొత్తినోని దొడ్డి గ్రామంలో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బార్కి భీమన్న మిర్చి పంటను మార్కెట్‌కు తీసుకువెళ్లేందుకు వ్యవసాయ బావి వద్ద బస్తాల్లో నింపారు. ఇదే సమయంలో భోజనం చేసేందుకు ఇంటికి వెళ్లి గంట తరువాత వచ్చి చూస్తే బస్తాలకు నిప్పంటుకుని మండుతున్నాయి. వెంటనే మంటలను ఆర్పగా 10 క్వింటాళ్ల వరకు కాలిపోయినట్లు రైతు తెలిపారు. ఈ సంఘటనపై అయిజ తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినట్లు రైతు భీమన్న తెలిపారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరారు.

----------

## అమెరికా రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ వాసి మృతి



హైదరాబాద్,జనవరి 29ప్రజావినికిడి,:
అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన యువకుడు మృతి చెందాడు. ఖైరతాబాద్ ఎం.ఎస్ మక్తాకు చెందిన మహమ్మద్ వాజిద్ ఉన్నత చదువుల కోసం నాలుగేళ్ల క్రితం అమెరికా వెళ్లాడు. నిరుపేద కుటుంబానికి చెందిన వాజిద్ స్వయం కృషితో పార్ట్ టైమ్ ఉద్యోగాలు చేస్తూనే విద్యాభ్యాసం కొనసాగించాడు. గతంలో కాంగ్రెస్‌పార్టీ ఖైరతాబాద్ డివిజన్ యువజ నాయకుడిగా కూడా పని చేశాడు. ఎన్ఆర్ఐ కాంగ్రెస్ మైనారిటీ విభాగంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. భారత కాలమానం ప్రకారం.. బుధవారం ఉదయం చికాగాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వాజిద్ మృతి చెందినట్టు కుటుంబ సభ్యులకు సమాచారమందింది. సికింద్రాబాద్ ఎంపీ అనిల్ కుమార్, పలువురు కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఎపి శకటానికి కేంద్ర ప్రభుత్వ పురస్కారం




హైదరాబాద్,జనవరి 29ప్రజావినికిడి,:
దేశ రాజధాని ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవం పెరేడ్‌లో భాగంగా ప్రదర్శించిన శకటాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ శకనికి కేంద్ర ప్రభుత్వం జ్యూరీ అవార్డు ప్రకటించింది. ప్రభుత్వం రాష్ట్రంలోని చేతి వృత్తుల కళలకు ప్రాముఖ్యత చాటుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వారసత్వ సంప్రదాయానికి ప్రతీకగా ఉన్న ఏటి కొప్పాక బొమ్మలతో రూపొందించి, ప్రదర్శించిన శకటం రిపబ్లిక్ డే పెరేడ్ ఉత్సవానికే హైలెట్‌గా నిలిచి యావత్ దేశ ప్రజలందరి దృష్టిని ఆకర్షించింది. సామాజిక మాధ్యమాల్లో సైతం లక్షలాది మంది ఈ శకటానికి మంత్రముగ్ధులై ప్రశంసలతో ముంచెత్తారు. రాష్ట్రంలో చేతివృత్తులు, హస్తకళలకు జాతీయ స్థాయిలో,అంతర్జాతీయ స్థాయిలో విస్తృత ప్రచారం తీసుకురావాల్నే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ఈ శకటాన్ని రూపొందించింది. శకటం ముందు వినాయకుడు, చివరలో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి ఎత్తయిన రూపాలతో ఇరువైపులా బొబ్బిలి వీణలు, తెలుగువారి కట్టుబొట్టు ప్రతిబింబించేలా అమర్చిన ఏటికొప్పాక బొమ్మల కొలువుతో శకటం కట్టుకుంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్మ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు సైతం ఈ శకటం రూపాన్ని చూసి పులకించిపోయారు. ఏటికొప్పాక శకటానికి బహుమతి రావడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్‌కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు.


## ఆన్‌లైన్ మోసాల గుట్టురట్టు

**8 రాష్ట్రాల్లో ఆపరేషన్‌తో బట్టబయలు - దేశవ్యాప్తంగా మొత్తం 576 కేసులు నమోదు**

**తెలంగాణలో 74 .. హైదరాబాద్‌లో 33 కేసులు - మొత్తం రూ. 2.87 కోట్లు ఫ్రీజ్ చేసిన పోలీసులు**

**కొన్ని కేసుల్లో బ్యాంకు ఉద్యోగులే నిందితులు - వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ సివి ఆనంద్**

హైదరాబాద్,జనవరి 29ప్రజావినికిడి,:
అమాయకులను టార్గెట్ చేసుకుని ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్న ముఠా గుట్టను హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు రట్టు చేశారు. అందుకు సంబంధించి ఎనిమిది రాష్ట్రాల్లో ఈ ఆపరేషన్ జరిగిందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు. బుధవారం హైదరాబాద్‌లో సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా మొత్తం 576 కేసులు నమోదు కాగా.. వాటిలో తెలంగాణలో 74 కేసులు.. హైదరాబాద్‌లో 33 కేసులు నమోదు అయినట్లు వివరించారు. ఈ ఆన్‌లైన్ మోసాల కారణంగా.. రూ. 88.3 కోట్ల మేర బాధితులకు నష్టం వాటిల్లిందని చెప్పారు. అయితే ఈ కేసుల్లో మొత్తం రూ. 2.87 కోట్లు ఫ్రీజ్ చేశామని వెల్లడించారు. ఈ కేసులో ముగ్గురు కీలక సూత్రదారులు ఉన్నారన్నారు. ముంబైకి చెందిన చెందిన జూనైద్ నగదును.. క్రిప్టో కరెన్సికి మారుస్తున్నాడని వివరించారు. ఆ క్రమంలో డిజిటల్ అరెస్ట్ కేసులో ఇద్దరు వైద్యులు మోసపోయారని విశదీకరించారు. గుర్తు తెలియని యాప్స్, గ్రూప్స్‌లో చేరవద్దంటూ ప్రజలకు సీవీ ఆనంద్ సూచించారు. ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్‌తో జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఇక సైబర్ క్రైం విషయంలో అవగాన చాలా ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. చీఫ్ జస్టిస్ సుప్రీంకోర్టు పేరుతో ఫేక్ ఆర్డర్ తయారు



చేశారన్నారు. అలాగే మీ కేసు క్లోజ్ చేస్తాం నగదు డిపాజిట్ చేయాలని డిమాండ్ చేయడంతో.. మూడు కోట్ల ఎఫ్‌డీలను నిందితులకు చెల్లించారని తెలిపారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఇక ఈ వ్యవహారంపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో సైతం సమావేశం నిర్వహించామన్నారు. ఈ సమావేశానికి అన్ని బ్యాంకులకు సంబంధించిన ఉన్నతాధికారులు సైతం హాజరయ్యారని వివరించారు. అయితే సైబర్ క్రైం అరికట్టడంలో కీలక పాత్ర పోషించాలని బ్యాంకు ఆధికారులకు ఆయన సూచించారు. దీనిపై ఓ కమిటీ ఏర్పాటు చేశామని.. ఆ నివేదిక అందజేసిన వెంటనే చర్యలు చేపడతామని సీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. ఇక నిందితులు మూడు రకాల సైబర్ క్రైమ్‌కు పాల్పడ్డారని వివరించారు. ఇందులో 52 మంది నిందితుల ప్రమేయం ఉందన్నారు. అలాగే ముగ్గురు బ్యాంక్ ఉద్యోగులను సైతం అరెస్ట్ చేశామని చెప్పారు. ఫేస్ బుక్ బ్రౌజింగ్‌తోపాటు వాట్సప్ గ్రూప్ ద్వారా నిందితులు ఆకర్షిస్తున్నారన్నారు. వ్యక్తిని లక్ష్యంగా చేసుకొని రూ. 93 లక్షల ట్రేడింగ్ ఫ్రాడ్ చేశారన్నారు. మరో బాధితుడు అయితే.. రూ. 2.06 లక్షల మేర విడతల వారీగా నగదు కోల్పోయాడన్నారు. అనీషా యాప్ ద్వారా వాట్సప్ గ్రూప్‌లో ఇన్వెస్ట్ చేసి మోసపోయాడరన్నారు. మ్యూల్ అకౌంట్ ఓపెన్ చేసి.. బ్యాంకు అధికారుల సహకారంతో ఫ్రాడ్ చేస్తున్నారని చప్పారు. విద్యావంతులు సైతం మోసపోతున్నారని చెప్పారు. గతేడాది రూ. 3, 500 కోట్లు సైబర్ క్రైమ్ ద్వారా మోసం జరిగిందని వివరించారు. అయితే ఈ కేసుల్లో కేవలం 13 శాతం మేరకే రికవరీ అయిందన్నారు. సైబర్ క్రైమ్‌లో నగదు రికవరీ కావడం చాలా కష్టమన్నారు. అయితే ఈ మోసాలపై అవగాహనం చాలా ముఖ్యమన్నారు. నిందితులు ఇతర రాష్ట్రాలు, దేశాలకు చెందిన వ్యక్తులు కావడంతో.. ఈ కేసులు దర్యాప్తు చేయడం చాలా కష్టతరంగా మారుతోందన్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు.

## నేటినుంచి వాట్సాప్ గవర్నెన్స్

హైదరాబాద్,జనవరి 29ప్రజావినికిడి,:
దేశంలోనే తొలిసారిగా... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పౌరసేవలు అందించేందుకు, ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు, వారికి అవసరమైన సమాచారాన్ని చేరవేసేందుకు వాట్సప్ గవర్నెన్స్‌కు శ్రీకారం చుట్టింది. గురువారం నుంచి ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి.వాట్సప్ గవర్నెన్స్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. మొదటి దఫాలో 161 సేవలు పౌరులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఇందులో భాగంగా ప్రభుత్వం అధికారిక వాట్సప్ నంబర్‌ను ప్రకటించనుంది. ఆ ఎకౌంట్‌కు వెర్గి÷డ్ ట్యాగ్ (టిక్ మార్క్) ఉంటుంది. ఈ నంబరు వన్‌స్టాప్ సెంటర్‌లా పనిచేస్తుంది. తొలిదశలో ఇందులో 161 రకాల సేవలు అందించనున్నారు. భవిష్యత్తులో వీటిని మరింత విస్తృతం చేయనున్నారు. ప్రభుత్వం ఏదైనా సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలంటే... ఈ వాట్సప్ ఖాతా ద్వారా సందేశం పంపిస్తుంది. ఉదాహరణకు . భారీవర్షాలు, వరదల కారణంగా.. రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నాం. . మీ ప్రాంతంలో విద్యుత్తు సబ్‌స్టేషన్ల మరమ్మతుల కారణంగా.. ఫలానా సమయంలో విద్యుత్తు సరఫరా ఉండదు. వైరస్‌లు వ్యాప్తిలో ఉన్నందున ఈ జాగ్రత్తలు తీసుకోండి. మీ ప్రాంతంలో పిడుగులు పడే అవకాశముంది. అప్రమత్తంగా ఉండండి. మీ ప్రాంతంలో ఈ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి లాంటి సమాచారాన్ని ఒకేసారి కోట్లమందికి చేరవేస్తారు. ప్రజలు తమ వినతులు, ఫిర్యాదులు ఏవైనా ఇవ్వాలనుకుంటే.. ఈ నంబరుకు మెసేజ్ చేస్తే... వెంటనే వారికి ఒక లింక్ వస్తుంది. అందులో సంబంధిత వ్యక్తి పేరు, ఫోన్ నంబరు, చిరునామా పొందుపరిచి.. వినతిని టైప్ చేస్తే సరిపోతుంది. వెంటనే వారికి ఒక రిఫరెన్స్ నంబరు వస్తుంది. దాని ఆధారంగా తాము ఇచ్చిన వినతి పరిష్కారం ఎంతవరకూ వచ్చింది? ఎవరివద్ద ఉందనేది తెలుసుకోవచ్చు. తమ పరిధిలో మురుగు కాలవల లీకేజీలు, రోడ్ల గుంతలు వంటివి ఫొటోలు తీసి




పెట్టొచ్చు. వాతావరణ కాలుష్యంపైనా ఫిర్యాదులు చేయొచ్చు.ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు అర్హతలు, పథకాల లబ్ధి గురించి ఈ వాట్సప్ నంబరుకు మెసేజ్ చేసి తెలుసుకోవచ్చు. రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాల సమాచారాన్ని వాట్సప్‌లో పంపిస్తారు. అందులో నుంచి మీకు కావాల్సిన ప్రాంతాన్ని ఎంపిక చేసుకుని, అక్కడే టికెట్లు, వసతి సహా అన్ని బుక్ చేసుకోగలరు. విద్యుత్తు బిల్లులు, ఆస్తి పన్నులు ఈ అధికారిక వాట్సప్ ద్వారా చెల్లించొచ్చు. ట్రేడ్ లైసెన్సులు పొందొచ్చు. దేవాలయాల్లో దర్శనాల స్లాట్ బుకింగ్, వసతి బుకింగ్, విరాళాలు పంపడం వంటివి చేయొచ్చు. రెవెన్యూ శాఖకు సంబంధించి ల్యాండ్ రికార్డుల యాక్సెస్, వివిధ సర్టిఫికెట్లు పొందొచ్చు.

# సినిమాకు ఎంట్రీ ఇస్తున్న సైఫ్ కొడుకు
## హీరోయిన్‌గా శ్రీలీల..?



బాలీవుడ్ అగ్ర నటుడు సైఫ్ అలీఖాన్ కొడుకు ఇబ్రహీం అలీఖాన్ బాలీవుడ్ ఎంట్రీకి రంగం సిద్ధం అయ్యింది. ఇబ్రహీం బాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై క్లారిటీ ఇచ్చాడు అగ్ర దర్శకుడు, నిర్మాత కరణ్ జోహర్. సోషల్ మీడియా వేదికగా ఆయన పోస్ట్ పెడుతూ.. ఇబ్రహీంని బాలీవుడ్‌కి పరిచయం చేయబోతున్నాను అంటూ ప్రకటించాడు. ఈ సందర్భంగా ఇన్‌స్టాలో ఒక పోస్ట్ పెట్టాడు. 12 ఏండ్ల క్రితం ఇబ్రహీం అలీఖాన్ తల్లి అమృత (సైఫ్ అలీఖాన్ మొదటి భార్య)ని మొదటి సారి నేను కలిశాను. తనను డింగి అని పిలవడం నాకు అలవాటు. అమృత మా నాన్నతో కలిసి ధర్మ ప్రోడక్షన్స్‌లో 'దునియా' అనే సినిమా చేసింది. ఈ సినిమా తర్వాత మేమిద్దరం మంచి ఫ్రెండ్స్ అయ్యాం. తనతో కలిసి చైనీస్ డిన్నర్ చేయడం.. జేమ్స్ బాండ్ సినిమా చూడడం.. ఇప్పటికి మర్చిపోలేను. మేము కలిసిన సెకండ్ టైంలోనే నన్ను స్వంత మనిషిలా చూసుకుంది. సైఫ్‌ని నేను మొదటిసారి ఆనంద్ మహింద్రా ఆఫీస్‌లో కలిశాను. ఆ తర్వాత ఈ ఫ్యామిలీతో మంచి రిలేషన్ ఏర్పడింది. సినిమా అనేది వీరి రక్తంలోనే ఉంది. త్వరలోనే మీ ముందుకు ఇబ్రహీం అలీఖాన్‌ని పరిచయం చేయబోతున్నాను. అప్పటివరకు వెయిట్ చేయండి అంటూ కరణ్ జోహర్ రాసుకోచ్చాడు. నటి శ్రీలీలతో కలిసి ఇబ్రహీం అలీఖాన్ రెస్టారెంట్‌లో నుంచి బయటికి వచ్చిన ఫొటోలు ఇటీవలే వైరల్ అయిన విషయం తెలిసిందే. తాజాగా ఇబ్రహీం డెబ్యూ మూవీలో హీరోయిన్‌గా శ్రీలీల నటించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



# 15 ఏళ్ల తరువాత పిలుపు వచ్చింది : తాప్సీ

15 ఏళ్లలో తొలిసారి నాకు ఎంతో ఇష్టమైన దర్శకుడి సినిమా వేడుకకు ఆహ్వానం వచ్చిందని అన్నారు హీరోయిన్ తాప్సీ. తాజాగా ఆమె 'బ్యాడ్‌గర్ల్' అనే చిత్ర టీజర్ లాంచ్ వేడుకలో పాల్గొన్నారు. ఈ వేడుక చెన్నైలో జరిగింది. మరి తాప్సీ చెబుతున్న ఆ ఇష్టమైన దర్శకుడు ఎవరు? ఏంటా కథ? అనే విషయంలోకి వస్తే.. బాలీవుడ్ దర్శక నటుడు అనురాగ్ కశ్యప్, కోలీవుడ్ దర్శకుడు వెట్రిమారన్ సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'బ్యాడ్‌గర్ల్'. తాజాగా ఈ సినిమా టీజర్‌ను చెన్నై నగరంలో జరిగిన వేడుకలో విడుదల చేశారు. గ్రాస్‌రూట్ ఫిల్మ్ కంపెనీ పతాకంపై తెరకెక్కిన ఈ మూవీకి బాలీవుడ్ సంగీత దర్శకుడు అమిత్ త్రివేది స్వరాలు సమకూర్చారు. ఈయన తమిళ చిత్రానికి సంగీతం అందించడం ఇదే తొలిసారి. దర్శకుడు వెట్రిమారన్ వద్ద 'వడ చెన్నై', 'విచారణై' వంటి సినిమాలకు అసిస్టెంట్‌గా పనిచేసిన వర్షా భరత్ ఈ సినిమా ద్వారా దర్శకురాలిగా పరిచయమవుతున్నారు. 'కమింగ్ ఆఫ్ ఏజ్ ఫ్యామిలీ డ్రామా'గా రూపొందిన ఈ మూవీలో ప్రధాన పాత్రను అంజలి శివరామన్ పోషించగా.. శాంతిప్రియ, హృద్ హారూన్, టీజే అరుణాచలం, శరణ్య రవిచంద్రన్ తదితరులు ఇతర పాత్రలలో నటించారు. ప్రస్తుతం ఈ సినిమా తుదిదశ చిత్రీకరణ జరుపుకుంటోంది.

# వేగంగా డ్యాన్స్ చేయడం ఆపేయండి..
## మహేశ్, ప్రభాస్, చరణ్, అల్లు అర్జున్ లకు షారుఖ్ ఖాన్ విజ్ఞప్తి




సౌత్ ఇండియా సినీ స్టార్లు మహేశ్‌బాబు, ప్రభాస్, రామ్ చరణ్, అల్లు అర్జున్, యశ్, రజనీకాంత్, విజయ్ తదితరులకు బాలీవుడ్ సూపర్ స్టార్ షారుఖ్ ఖాన్ కీలక సూచన చేశారు. వారందరూ తన స్నేహితులేనని పేర్కొన్న ఆయన.. వారు వేగంగా డ్యాన్స్ చేయడం ఆపాలని, ఎందుకంటే ఈ విషయంలో వారిని ఫాలో కావడం కష్టమని చెబుతూ నవ్వులు పూయించారు. దుబాయ్ వేదికగా జరిగిన 'గ్లోబల్ విలేజ్' కార్యక్రమానికి హాజరైన షారుఖ్ ఖాన్ వేదికపై డ్యాన్స్ చేసి ఉర్రూతలూగించారు. అనంతరం మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రభాస్ ప్రస్తుతం 'కింగ్' సినిమాలో నటిస్తున్నారు. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో షారుఖ్ కుమార్తె సుహానా ఖాన్ కీలక పాత్రలో కనిపించనుంది. కాగా, షారుఖ్, నయనతార, విజయ్ సేతుపతి, ప్రియమణి ప్రధాన పాత్రల్లో నటించిన 'జవాన్' సినిమా రూ. 1000 కోట్లకుపైగా వసూలు చేసింది.





# అకీరాతో సినిమాకు 'పంజా' డైరెక్టర్‌ఆసక్తి



అవకాశం వస్తే తప్పకుండా పవన్ కల్యాణ్ తనయుడు అకీరాతో సినిమా చేస్తానని కోలీవుడ్ డైరెక్టర్ విష్ణువర్ధన్ అన్నారు. పవన్ కల్యాణ్ హీరోగా 'పంజా' చిత్రాన్ని తెరకెక్కించి తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన దర్శకుడు విష్ణువర్ధన్. ఆయన తాజా చిత్రం 'ప్రేమిస్తావా' ఈ నెల 30న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు.అకీరాతో దర్శకుడు విష్ణు సినిమా తెరకెక్కించనున్నారని ఇటీవల ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో, అకీరాతో 'పంజా' సీక్వెల్‌'ని కానీ, వేరే సినిమాగానీ తీస్తున్నారా? అని మీడియా ప్రశ్నించింది. దానికి ఆయన స్పందిస్తూ, తానేదీ ముందుగా ప్రణాళిక చేయనని, దేనికైనా సమయం రావాలని, 'పంజా' కూడా ప్రణాళిక చేసి తీసింది కాదని పేర్కొన్నారు. 'పంజా' తర్వాత తెలుగులో మళ్లీ సినిమాలు చేయకపోవడంపై మాట్లాడుతూ.. తెలుగులో ప్రతిపాదనలు వచ్చిన సమయంలో వేరే ప్రాజెక్టులతో బిజీగా ఉన్నానని, అందుకే ఇక్కడ సినిమాలు చేయలేకపోయానని వివరణ ఇచ్చారు. ఒకవేళ తాను మరో తెలుగు సినిమా చేయకపోతే తన తల్లి ఊరుకోరని అన్నారు.

# వరుణ్ తేజ్ 15..
## హారర్ వేట మొదలైంది!



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ తన కెరీర్‌లో మళ్లీ బిగ్ హిట్ కొట్టే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇటీవల వచ్చిన సినిమాలతో ఊహించిన స్థాయిలో సక్సెస్ రాకపోయినా, వరుణ్ ఎప్పటికప్పుడు తన సినిమాల విషయంలో కొత్తదనాన్ని ప్రదర్శిస్తూ వస్తున్నారు. తాజాగా ఓ భారీ హారర్ కామెడీ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. మెర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందనున్న ఈ సినిమాను ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్, యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మించనున్నాయి. ఇటీవల అధికారికంగా ఈ సినిమా ప్రకటన రాగా, ఒక క్రియేటివ్ పోస్టర్‌తో సినిమాపై అంచనాలు పెంచేశారు మేకర్స్. హారర్ నేపథ్యంలో కామెడీతో కూడిన వినోదాన్ని అందించేందుకు ఈ ప్రాజెక్ట్‌ను భారీగా ప్లాన్ చేస్తున్నారు. ఇక తాజాగా టీమ్ పూర్తిగా వియత్నాంలో సెటిలైంది. అక్కడ అద్భుతమైన లొకేషన్లను స్కౌటింగ్ చేస్తూనే, కథా చర్చలను కూడా ముగిస్తున్నట్లు తెలుస్తోంది.ఇప్పటికే విడుదలైన చిత్ర యూనిట్ తాజా ఫోటోల్లో, వరుణ్ తేజ్ వియత్నాం బ్యాక్‌డ్రాప్‌లో స్టన్నింగ్ లుక్‌తో కనిపించారు. సహజంగా మెగా హీరోలకు అందం, స్టైల్ లో ఏ మాత్రం తగ్గదు. ఇప్పుడు వరుణ్ కూడా ఈ సినిమాకి తగ్గట్టు తన లుక్‌లో మార్పులు తీసుకొచ్చినట్లు కనిపిస్తోంది. ఆ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, ఫ్యాన్స్ ఈ సినిమాపై మరింత ఆసక్తి కనబరుస్తున్నారు. ఇది వరుణ్ తేజ్‌కు చాలా కీలకమైన సినిమా. ఇటీవల కొన్ని ప్రయోగాత్మక చిత్రాలు చేసినప్పటికీ, బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఫలితాలు అందుకోవడం కుదరలేదు. అయితే, ఈ సారి భారీ బడ్జెట్‌తో, డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ప్రత్యేకించి హారర్ కామెడీ అంటే తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆసక్తిగా ఎదురుచూస్తారు. అలాంటి జానర్‌లో మెగా హీరో చేయడం, దానికి తగిన స్కేల్‌లో సినిమా తెరకెక్కడం మరింత హైప్ క్రియేట్ చేస్తోంది. ఇక ఈ సినిమాకి మ్యూజిక్ డైరెక్టర్‌గా థమన్ పని చేస్తున్నారు. ఇప్పటికే ఎన్నో సూపర్ హిట్ ఆల్బమ్స్ అందించిన తమన్, ఈ హారర్ కామెడీకి ఎనర్జీని తీసుకురావడానికి ప్రత్యేకమైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌ను అందించనున్నారని సమాచారం. ఇప్పటివరకు వచ్చిన అప్‌డేట్స్‌తో ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది. విజువల్‌గా హై స్టాండర్డ్స్ తో రూపొందబోతున్న ఈ సినిమా, ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని అందించబోతుందని మేకర్స్ హామీ ఇస్తున్నారు. ఈ మూవీని ఒక పక్క కామెడీ, మరోపక్క అద్భుతమైన విజువల్స్‌తో రూపొందించేందుకు టీమ్ అన్ని చర్యలు తీసుకుంటోంది.

# గుజరాత్ సీఎంను కలిసిన మోహన్ బాబు, విష్ణు



టాలీవుడ్ సీనియర్ నటుడు మోహన్ బాబు, తన కుమారుడు మంచు విష్ణుతో కలిసి గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌ను కలిశారు. ఈ విషయాన్ని మోహన్ బాబు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. సీఎంతో కలిసి దిగిన ఫొటోలను కూడా ఆయన పంచుకున్నారు. మంచు విష్ణు, శరత్ కుమార్, నటుడు ముఖేశ్ రిషిలతో కలిసి ఆయన ఈరోజు ఉదయం గుజరాత్ సీఎంను కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు తెలంగాణ కళాకారుడు రమేశ్ గొరిజాల వేసిన పెయింటింగ్‌ను బహుమతిగా అందజేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ మోహన్ బాబు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పోస్టు పెట్టారు. ఫొటోలను పంచుకున్న ఆయన ఎంతో ఆనందంగా ఉందని ట్వీట్ చేశారు. "మంచు విష్ణు, శరత్ కుమార్, ముఖేశ్ రిషి, వినయ్ మహేశ్వరితో పాటు గౌరవనీయులైన గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌ని కలవడం చాలా ఆనందంగా ఉంది. మాకు ఆయనను కలిసే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఆయన ఎప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నా. ఈ సందర్భంగా విష్ణు ఆయనకి ప్రఖ్యాత తెలుగు కళాకారుడు రమేశ్ గొరిజాల పెయింటింగ్‌ను బహుమతిగా ఇచ్చారు. గుజరాత్ రాష్ట్రాన్ని మరింత పురోగతివైపు నడిపిస్తున్న డైనమిక్ లీడర్‌గా ఆయన ఈ విజయాన్ని కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నా" అని మోహన్ బాబు ట్వీట్‌లో రాసుకొచ్చారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613